## 'ఎర్లీబర్డ్'ను సద్వినియోగం చేసుకోండి



మారుతీదివాకర్, డీసీ

అంబర్‌పేట, ఏప్రిల్ 8: ప్రభుత్వం కల్పించిన ఎర్లీబర్డ్ ఆఫర్‌ను ఆస్తి పన్ను చెల్లించేవారు సద్వినియో గం చేసుకోవాలని జీహెచ్ఎంసీ అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీదివాకర్ కోరారు. ఈ నెల 30 వ తేదీలోపు ఈ ఆఫర్‌ను ఉపయోగించుకున్న వారికి 5 శాతం రిబేట్ లభిస్తుందని తెలిపారు. సర్కిల్ పరిధిలోని హిమాయత్‌నగర్, కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట తదితర డివిజన్ల లో ఉన్న ఆస్తిపన్ను దారులకు ఇది మంచి అవకాశమన్నారు. సర్కిల్ ఎర్లీబర్డ్ లక్ష్యం రూ.29.23 కోట్లుగా ఉందని, ఈ నెల 7వ తేదీ వరకు రూ.4 కోట్లు వచ్చిందని వెల్లడించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కుష్టువ్యాధిపై అవగాహన కల్పించాలి



కుష్టువ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ముందస్తు జాగ్రత్తతో కుష్టు వ్యాధిని నయం చేయవచ్చని ప్రభుత్వ కుష్టు వ్యాధి ట్రైనింగ్ సెంటర్(నల్లకుంట)ఎస్ఎంఓ డాక్టర్ సుజాత అన్నారు. మంగళవారం జరిగిన సమావేశంలో కుష్టు వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరుతూ తెలంగాణ ఆరోగ్య శాఖ డైరెక్టర్ బి. రవీంద్ర నాయక్‌ను ఎస్ఎంఓ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో సిబ్బందితో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. జె.ఎం.ఓ. డాక్టర్ సుష్మా లక్ష్మి, రాష్ట్ర ఎస్ఎల్ఓ డాక్టర్ బి. జాన్‌బాబు, జీఎల్ సీటీసీ డాక్టర్లు పాల్గొన్నారు.

– కాచిగూడ, ఏప్రిల్ 8

## బస్తీలో సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజల సమస్యల పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ మజీద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం అహ్మద్ నగర్ డివిజన్ పోచమ్మ బస్తీ వాసులు ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ ను కలిసి బస్సు సమస్యలపై ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 8

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



బీఆర్ఎస్‌భవన్‌లో నిర్వహించిన రజదోత్సవ మహాసభ సన్నాక సమావేశానికి హాజరైన నాయకులు

మెహిదీపట్నం, ఏప్రిల్ 8 : బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాల ఇన్‌చార్జులు సీహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్, ఠాకూర్ జీవన్ సింగ్‌లు అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ భవన్‌లో నిర్వహించిన రజదోత్సవ మహాసభ సన్నాక సమావేశానికి ముఖ్య నాయకులు తరలి వెళ్లారు. మెహదీపట్నంలో కార్వాన్ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్ సింగ్, సీనియర్ నాయకులు కే. శేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ.. బుధవారం గ్రాండ్ గార్డెన్‌లో నియోజకవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేస్తారన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశంలో పాల్గొనాలని సూచించారు

## హనుమాన్ జయంతిని వైభవంగా నిర్వహిస్తాం

కాచిగూడ, ఏప్రిల్ 8: కాచిగూడ హర్రస్ పెంటలో ని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 12 తేదీన శ్రీ హనుమాన్ జయంతి వేడుకలకు భారీ ఎత్తున ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు హిందూ శ్మశాన వాటిక ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ 12వ తేదీ శనివారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవతో పూజలు మొదలై ఉదయం 10:30 నిమిషాలకు సామూహిక సత్యానారాయణ స్వామి వ్రతాలు జరుగుతాయని తెలిపారు. వ్రతం చేసుకుని భక్తులు ముందుగా తమ పేర్లను దేవాలయంలో నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం వేల మందికి అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ హనుమాన్ జయంతి పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్ విగ్, సాయి గిరిధర్, బి.కృష్ణ గౌడ్, రతన్ విద్యాసాగర్, నందకిషోర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## హబీబ్‌నగర్ నాలాలో పూడికతీత



వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా నాలాల్లో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించడానికి జీహెచ్ఎంసీ సర్కిల్ 12 అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్లోని హబీబ్ నగర్ నాలాలో పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ పనులను ఏఈ మహేశ్ తో కలిసి ఎంఐఎం నాయకుడు జాఫర్ ఖాన్ పర్యవేక్షించారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 8

## స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు



దుర్గానగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, ఏప్రిల్ 8 : స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మంగళవారం డివిజన్ లోని దుర్గా నగర్‌లో ఆయన పర్యటించారు. స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నాడు. ముఖ్యంగా బస్తీలోని లో ప్రెషర్ మంచినీటి సరఫరాతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా... వెంటనే ఆమర సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంతోష్ చారి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి



ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయడానికి అధికారులు కృషి చేయాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. మంగళవారం నానల్ నగర్ డివిజన్లోని కాకతీయ నగర్ కాలనీలో స్థానికులు, ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, ఈఈ వెంకట శేషయ్య, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, జలమండలి,విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

– మెహహిదీపట్నం, ఏప్రిల్ 8

## ఎమ్మెల్సీ కవిత ధర్నాకు బీఆర్ఎస్ నేతల మద్దతు



ఇందిరాపార్కు వద్ద ధర్నాలో ఎమ్మెల్యే కవితకు మద్దతు తెలుపుతున్న నేతలు

గోల్నాక, ఏప్రిల్ 8: అసెంబ్లీలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఇందిరా పార్కు వద్ద ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టిన ధర్నాలో అంబర్‌పేట బీఆర్ఎస్ నాయకులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. నాయకులు లింగా రావు, రామా రావు యాదవ్, ఆకుల మల్లేశ్, భవాని, బొట్టు మహేశ్‌గౌడ్, నరేంద్ర ముదిరాజ్, సాయి తదితరులు ఉన్నారు.




అసెంబ్లీ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్ఠ కోసం నిర్వహించిన దీక్షకు నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు. మంగళవారం ఇందిరా పార్క్ వద్ద జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్వహించిన దీక్షలో నాంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్ కుమార్ గౌడ్, చెన్న బత్ని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం

## ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలి



చార్మినార్ వద్ద జరిగిన కార్యక్రమంలో బ్రోచర్ విడుదల చేస్తున్న ప్రముఖులు

చార్మినార్, ఏప్రిల్ 8: ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని మాజీ డీసీపీ బాబూ బూరావు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నాంపల్లి కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద వాక్ ఫర్ ఎహెల్తీ బిగినింగ్‌ను నిర్వహించారు. ఈ వాక్ లో స్థానిక వాసులు, డాక్టర్లు, స్థానిక నాయకులు కలిసి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో. తెలియజేశారు. ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి రోజు వ్యాయమ కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. కార్పొరేటర్ సయ్యద్ సోహెల్ ఖాద్రీ, నాంపల్లి కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సమీ, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అమన్ సల్వాన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్, అనస్తీషియా డాక్టర్ ఇర్ఫాన్, శ్రీ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన



కూచిపూడి నృత్యప్రదర్శనలో కళాకారులు

రవీంద్రభారతి, ఏప్రిల్ 8 : ఆత్మకల్పన కూచిపూడి నాట్యాలయం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో అర్జున దశనమియం కూచిపూడి నృత్యప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి నాట్యగురువు డాక్టర్ జ్యోతిరెడ్డి విచ్చేసి కూచిపూడి నృత్యప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు రామలింగశాస్త్రిమాట్లాడుతూ ప్రాచీన లలిత కళల మన పూర్వీకులు ప్రసాదించిన ప్రాచీన శాస్త్రీయ నృత్యాలు, ఈ ప్రాచీన కళలను కాపాడుకొనిభవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత నాట్యగురువులపై ఉందని అన్నారు. సభకు ముందు ఆత్మకల్పన కూచిపూడి నాట్యాలయం కళాకారులు ప్రదర్శించిన నృత్యప్రదర్శన ఆలరించింది. నిర్వాహకులు గిరీష్‌చంద్ర, నాట్యగురువులు పాల్గొన్నారు.

## సొంత ఎజెండాతో పరిపాలన ఉండొద్దు



హిమాయత్ నగర్ లోని ఎస్ ఎన్ రెడ్డి భవన్‌లో ఎమ్మెల్సీ సత్యంకు సత్కారం చేస్తున్న ఏఐటీయూసీ నేతలు

హిమాయత్‌నగర్,ఏప్రిల్ 8: రాష్ట్రంలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై శాసనమండలిలో గళం వినిపిస్తానని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం స్పష్టం చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మంగళవారం హిమాయత్ నగర్‌లోని ఎస్ ఎన్ రెడ్డి భవన్‌లో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంను పలువురు శాలువాలు కప్పి, పూలదండలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు, కార్మికవర్గానికి నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తరువాత వారి సొంత ఎజెండాలతో పరిపాలన సాగించకుండా ప్రజలకు మేలు చేసే మార్గాలను అన్వేషించాలని కోరారు. ఈ కార్య క్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి.ఎస్. బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ. యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ, ఉపాధ్యక్షుడు కె.యేసురత్నం, కార్యదర్శులు బి.వెంకటేశం, ఎస్. విలాస్, వై.ఓమయ్య, నేతలు పానుగంటి పర్వతాలు, రామస్వామి,శ్రీనివాస్, కె.స్వా మి, కమతం యాదగిరి, నందం, పి.వెంకటయ్య,బి.కిషన్, కె.రవి చంద్రన్, చందునాయక్, లక్ష్మీబాయి, చక్రపాణి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో పనిచేయుటకు దరఖాస్తుల ఆహ్వానం

బండ్లగూడ, ఏప్రిల్ 8: కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల దర్గా ఖాలీజ్‌ఖాన్ లో పనిచేయుటకు మహిళల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. స్కావెంజర్, మహిళా వాచ్‌మెన్‌గా పనిచేసేందుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విద్యార్హతలు ఏడు నుంచి పదో తరగతి వరకు ఉండాలని పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 11 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9676769280, 6304530160 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ, ఏప్రిల్ 8: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కాచిగూడ రైల్వే పీఎస్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ చిమ్నా వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (35)మంగళవారం బుద్వేల్..శివరాంపల్లి రైల్వే స్టేషన్ మధ్య పట్టాలు దాటుతుండగా అదే సమయంలో వచ్చిన గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతిని ఒంటిపై ఆకుపచ్చ రంగు చొక్కా, కాకి రంగు ప్యాంటు ధరించి, ఎత్తు 5.5 ఉన్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## బైక్ ఢీ.. బాలికకు గాయాలు

మెహిదీపట్నం, ఏప్రిల్ 8 : రోడ్డు దాటుతున్న బాలికలను బైక్ ఢీకొట్టడంతో గాయాలైన ఘటన హుమాయున్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం తెల్లవారు జామున మెహిదీపట్నం సరోజినీ దేవి కంటి ఆస్పత్రి దగ్గర ఉన్న పార్క్ కాంటినెంటల్ హోటల్ సమీపంలో ఎన్ఎండీసీ రోడ్ వైపు ఇద్దరు బాలికలు పాదచారుల మార్గాన్ని దాటుతున్నారు. వేగంగా వచ్చిన బైకర్ వారిద్దరినీ ఢీకొట్టాడు. దీంతో బైకర్‌తో పాటు ఓ బాలికకు గాయాలయ్యాయి. గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ డి.ధన లక్ష్మి, ఆసిఫ్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. బాల కృష్ణ గౌడ్‌తో పాటు వారి బృందం ఘటనా స్థలానికి చేరుకుని బైకర్‌ను అంబులెన్స్‌లో మహవీర్ ఆసుపత్రికి తరలించగా, గాయపడిన బాలికను పోలీసు వాహనంలో తరలించారు. దీనిపై పోలీసులు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు.

## వాచ్‌మెన్ కు గాయాలు

కాచిగూడ, ఏప్రిల్ 8: ప్రమాదవశాత్తు లిఫ్ట్ గుంతలో వాచ్‌మెన్ పడి తీవ్ర గాయాలైన ఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం బేగంపేట ప్రాంతానికి చెందిన సుభాష్(50)చప్పల్ బజార్ లోని కుత్బిగూడ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న వినోద్ అనే యజమాని ఇంటికి వాచ్‌మెన్ గా చేరాడు. సోమవారం రాత్రి సుభాష్ ఫస్ట్ ఫ్లోర్ వెళ్లి పనులు చూసి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు లిఫ్ట్ గుంతలో పడిపోయాడు. దీంతో తలకు, శరీరానికి తీవ్ర గాయాలైనాయి. ప్రస్తుతం ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

## నైపుణ్య శిక్షణ అందించడానికి సెట్విన్ కృషి



మోతిగల్లిలోని సెట్విన్ ప్రధాన శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

చార్మినార్, ఏప్రిల్ 8 యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడంతో పాటు నైపుణ్య శిక్షణ అందించడానికి సెట్విన్ కృషి చేస్తుందని పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వరంగ సెట్విన్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న మోతిగల్లీ, సీతాఫల్ మండి శిక్షణ కేంద్రాలను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాల్ రావు తో కలిసి ఎమ్మెల్యే రేవూరి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో నిర్వహిస్తున్న కోర్సుల వివరాలను, శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించారు. సెట్విన్ కేంద్రాల్లో విద్యార్థులకు అందుతున్న శిక్షణ, ఉద్యోగ అవకాశాల కల్పనా తదితర అంశాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండురోజుల క్రింద శాసనసభ నియోజకవర్గంలో సెట్విన్ సహకారంతో జాబ్ మేళా నిర్వహించామని తెలిపారు. అక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనకు సెట్విన్ ఒక ఆశాదీపంగా వెలుగునివ్వడం సంతోషంగా ఉందన్నారు. సెట్విన్ ఆధ్వర్యంలో మరిన్ని జాబ్ మేళాలను నిర్వహించి ఉపాధి అవకాశాల కల్పన కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ట్రైనింగ్ ఇన్‌చార్జి ఎం.నవీన్ కుమార్, మోతిగల్లీ, సీతాఫల్ మండి కేంద్రాల ఇంచార్జ్ లు వెంకటేశ్వర్లు, అనిత, కేంద్రాల ఫ్యాకల్టీలు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణ సంఘం శ్మశాన వాటిక అభివృద్ధి పనులు చేపట్టండి




కార్వాన్ నియోజకవర్గంలో లంగర్ హౌస్ డివిజన్లోని నాయీబ్రాహ్మణ సంఘం శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే మమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ ఆదేశించారు. మంగళవారం నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ ను కలిసి శ్మశానాటికలో సమస్యల గురించి వివరించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జీహెచ్ఎంసీ అధికారులను బుధవారం శ్మశాన వాటికలో పర్యటించి అభివృద్ధి పనులకు ప్రణాళికలను రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు మాతంగి రమేశ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

– మెహిదీపట్నం, ఏప్రిల్ 8

# సంక్లిష్ట స్థితిలో తల్లీబిడ్డను కాపాడి..

### గర్భిణికి తీవ్ర రక్తస్రావం
### శస్త్రచికిత్స చేసి ప్రసవం చేసిన డాక్టర్లు..
### తల్లీబిడ్డ క్షేమం



తల్లీబిడ్డలకు వైద్య పరీక్షలు నిర్వహించిన సమయంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓ, శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్యుల బృందం

అమీర్‌పేట్, ఏప్రిల్ 8: వారం రోజుల్లో ప్రసవించనున్న ఓ మహిళ.. గర్భ సంచికి అతుక్కుని ఉండాల్సిన 'మాయా' విడిపోయిన పరిస్థితుల్లో తీవ్రరక్త స్రావం సమస్యతో అమీర్‌పేటలోని ప్రభుత్వ దవాఖానలో చేరింది. ప్రసవం తరువాత గర్భ సంచి నుంచి వేరుకావాల్సిన మాయా, ప్రసవానికి వారం రోజుల ముందే వేరుకావడంతో.. శిశువుతోపాటు తల్లికి కూడా ప్రాణాపాయం ఉన్నట్టు గ్రహించిన ఇక్కడి గైనిక్ వైద్య బృందం, కేవలం 8 నిమిషాల్లో అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి తల్లితోపాటు శిశువు ప్రాణాలను కాపాడారు. వివరాలిలా ఉన్నాయి. బాలానగర్‌కు చెందిన నెలలు నిండిన గర్భిణి యాస్మిన్(23) ఈనెల 5వ తేదీ ఉదయం 10 గంటలకు అమీర్‌పేటలోని 50 పడకల సీహెచ్సీ(ప్రభుత్వ ఆసుపత్రి)కి చేరింది. అత్యవసర కేసుగా పరిగణిస్తూ, ఇక్కడి గైనిక్ బృందం యాస్మిన్‌ను ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించి, గర్భ సంచికి అతుక్కుని ఉండాల్సిన 'మాయా' విడిపోవడమే రక్త స్రావానికి కారణమనే విషయాన్ని గుర్తించి, వెంటనే శస్త్ర చికిత్సకు సిద్ధమయ్యారు. మెరుగైన చికిత్స కోసం ఇక్కడి నుంచి నీలోఫర్ వంటి పెద్దాసుపత్రికి తరలించేంత సమయం కూడా లేకపోవడంతో, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ రవూఫ్, ఆర్ఎంవో డాక్టర్ వినాయక్‌లు కూడా అనుమతించడంతో ఇక్కడి గైనిక్ బృందం అనస్థీషియా, పీడియాట్రిక్ విభాగం వైద్యులతో కలిసి కేవలం 8 నిమిషాల్లో శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి, తల్లితో పాటు శిశువును కాపాడారు. ప్రస్తుతం తల్లీబిడ్డలు పూర్తిగా కోలుకున్నారు. మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంవోలు శస్త్రచికిత్స నిర్వహించిన వైద్యుల బృందంతో కలిసి తల్లీబిడ్డలను పరీక్షించిన అనంతరం వారు పూర్తి స్థాయిలో వసతులు లేకున్నా.. ధైర్యంతో శస్త్రచికిత్స నిర్వహించిన వైద్యుల బృందాన్ని అభినందించారు.

## గ్యాస్ ధరల పెంపుపై.. నిరసన సెగలు

జగద్గిరిగుట్ట ఏప్రిల్ 8 : వంటగ్యాస్ సిలిండర్ ధర పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాన్ని మోపుతోందని సీపీఐ నాయకులు విమర్శించారు. గ్యాస్ ధర పెంపు, పెట్రోల్‌పై అదనపు ట్యాక్స్ విధింపునకు నిరసనగా మంగళవారం జగద్గిరిగుట్టలో సిలిండర్ల ప్రదర్శన నిర్వహించారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతుంటే మనదేశంలో ఉత్పత్తులపై పెంపు ఎందుకని ప్రశ్నించారు. ర్యాలీ తీసి అవుట్ పోస్ట్ చౌరస్తాలో మోడీ చిత్రపటాన్ని దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. హిందుత్వం ముసుగులో రాజకీయాలు చేస్తున్నారని బీజేపీ నాయకులను విమర్శించారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ధరలు తగ్గించకుంటే ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేశ్, రాములు, మహిళా సమైక్య ప్రతినిధులు కావ్య, ప్రమీల, జయమ్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.